క్లుప్తంగా

శాంతికుమార్‌కు ఎంపీ టికెట్ ఇవ్వాలి



మక్తల్: పాలమూరు పార్లమెంట్ స్థానం నుంచి బీజేపీ ఎంపీ టికెట్‌ను శాంతికుమార్‌కు ఆ పార్టీ అధిష్టానం కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు యాదవ్ కోరారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు పార్లమెంట్ పరిధిలో 60శాతం బీసీ ఓటర్లు ఉన్నారని, బీసీ అభ్యర్థికి ఎంపి టికెట్ ఇస్తే గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీసీ సేన అధ్యక్షుడు వెంకటేష్, గోపిరాజు, నర్సింహులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మాగనూర్: మండల పరిధిలోని నేరడగం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉజ్జెల్లి, బైరంపల్లి, నేరడగం, నేరడగండొడ్డి, తళంకేరి గ్రామాలకు బుధవారం 3గంటల నుంచి సాయంత్ర 5 గంటలకు వరకు విద్యుత్ అంతారయం ఉంటుందని విద్యుత్ ఏఈ దేవేంద్రనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. మండలంలోని వ్యాపారులు, రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

మరికల్: మండలంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మూడు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రవికాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132/11 కేవీ సబ్‌స్టేషన్‌లో చేసే మరమ్మతులకు గాను మరికల్, ధన్వాడ, దేవరకద్ర మండల్లాలో సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

మక్తల్: పట్టణంలోని డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని గ్రామస్తులు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి తన నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు.. మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పృధ్వీరాజ్, గొల్లపల్లి నారాయణ, వెంకటేష్, రాజు, నాగేష్, నరేందర్ పాల్గొన్నారు.

ఈకేవైసీ చేయించుకోవాలి

మరికల్: రేషన్‌కార్డులు ఈకేవైసీ చేసుకోవడం కోసం రెండురోజుల మాత్రమే అవకాశం ఉందని మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు ముకుందారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వరకు చివరి అవకాశమని, ఈకేవైసీ చేసుకొని వారు వెంటనే సంబంధిత రేషన్ దుకాణాలకు వెళ్లి త్వరగా చేయించుకోవాలని తెలిపారు.

ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

మక్తల్: మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నా మంగళవారం సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు, బీకేఆర్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, యాదవ్ శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.

చంద్రశేఖర్ ఆజాద్‌కు ఘన నివాళి



ఊట్కూరు: మండలంలోని బిజ్వార్‌లో మంగళవారం పీవైఎల్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దూ మాట్లాడుతూ.. చంద్రశేఖర్ ఆజాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, తిరుమలేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపొదలు తొలగించాలి

ఆత్మకూర్: మున్సిపాలిటీలోని ఓపెన్ ప్లాట్లలో పెరిగిన ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను ప్లాట్ల యజమానులు తొలగించుకోవాలని పుర కమిషనర్ నాగరాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో వందల సంఖ్యలో ఖాళీ ప్లాట్లు ఉన్నాయని, అందులో చెత్తాచెదారం చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అలాగే పట్టణంలోని వ్యాపారస్తులు తమ దుకాణ సముదాయాలకు సంబంధించిన లైసెన్సులను తీసుకోవాలని పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కోరారు.

ప్రయాణం.. నరకప్రాయం

- గుంతలమయంగా పెగడబండ- అచ్చంపేట రోడ్డు
- ఏళ్లతరబడిగా కనీస మరమ్మతుకు నోచుకోని వైనం
- ప్రజాప్రతినిధుల హామీలకే పరిమవుతున్న ఏర్పాటు



అధ్వానంగా మారిన పెగడబండ మట్టిరోడ్డు (ఫైల్)



పెగడబండ- అచ్చంపేట రోడ్డు వెళ్లే రోడ్డు (ఫైల్)

మాగనూర్: ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని పాలకులు ఊదరగొట్టు ప్రసంగాలు చేయడం.. అనంతరం ఆ హామీలను విస్మరించడం సర్వసాధరణమేనని పెగడబండ, అచ్చంపేట గ్రామాల ప్రజలు మండిపతున్నారు. గ్రామం నుంచి ఏ అవసరం ఉన్నా.. నిత్యం మాగనూర్‌కు రావాల్సిందే. కానీ, రోడ్డు మొత్తం పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తోంది. వాహనం కదలాలంటే చాలా నెమ్మదిగా వెళ్లాలి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మండల వ్యాప్తంగా ఇలా..

ప్రధానంగా మండలంలోని ఓబ్లాపూర్, అమ్మపల్లి, పర్మన్‌దొడ్డి, గజ్జరందొడ్డి, పుంజనూర్, నేరడగం దొడ్డి, బైరంపల్లి గ్రామాలకు బీటీరోడ్డు సౌకర్యం లేక గుంతలరోడ్డుతో దర్శనమిస్తోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి ఆయా గ్రామాలకు బీటీరోడ్డు సౌకర్యం కల్పించి ప్రయాణికుల బాధలు తొలగించాలని వేడుకుంటున్నారు.

అమలు కానీ హామీలు..

గత ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నేతలు తమను గెలిపిస్తే తక్షణమే రోడ్డు నిర్మిస్తామని చెప్పి.. అనంతరం ఈ రోడ్డు గురించి పట్టించుకున్న పాపానా పోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుతం ఈ గ్రామాలు మాగనూర్, అడవిసత్యారం గ్రామాలకు అమ్లెట్ గ్రామాలగానే ఉన్నాయి. పెగడబండలో గ్రామపంచాయతీకి కావాల్సిన జనాభా ఉన్న ఇప్పటివరకు నూతన పంచాయతీగా ఏర్పటు చేయకపోవడం కూడా గ్రామ అభివృద్ధి కుంటిపడటంలో ప్రధానమైందని ఆరోపిస్తున్నారు. గతంలో ఉన్న పాలకులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఏళ్ల తరబడి బీటీరోడ్డు నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. ఇప్పటికైనా బీటీరోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి..



బీటీరోడ్డు నిర్మించాలని చాలా సార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. రైతులు, వాహనాదారులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. తమ బాధలను గుర్తించి బీటీ రోడ్డు వేయాలి.

- నర్సింహారెడ్డి, పెగడబండ, గ్రామస్తుడు

నివేదికలు పంపించాం



ప్రస్తుతం మాగనూర్‌తోపాటు మక్తల్ నియోజకవర్గంలోని ఐదు మండలలోని మట్టిరోడ్లను బీటీ రోడ్లుగా నిర్మాణం చేపట్టాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే రోడ్డు పనులను ప్రారంభిస్తాం.

- మంగులాల్, పీఆర్‌డీఈఈ, మక్తల్

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



తీలేర్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

మరికల్: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా తీలేర్ ప్రాథమికొన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు వారి సొంత నైపుణ్యంతో చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎం అనురాధ మాట్లాడుతూ.. తమ పాఠశాల నుంచి గడిచిన రెండేళ్లలో సైన్స్ పరంగా రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు సాధించడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవతమ్మ, హెచ్‌ఎం అనూరాధ, రాజు, సికిందర్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మక్తల్: రాజీతోనే సమస్యలు పరిష్కరించుకోచ్చని సీఐ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని లోక్ అదాలత్ వచ్చేనెల 9న ఉంటుందని, పట్టణ పరిధిలోని రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతోపాటు, భూ తగాద కేసులు, వివిధ కుటుంబ సంబంధిత కేసులు లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు.

కార్యదర్శిపై దాడి అనైతికం



వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఆత్మకూర్: విధుల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శిపై దాడి ఘటనలో పోలీస్‌స్టేషన్‌లో, డీపీఓ, డీఎల్‌పీఓలకు పంచాయతీ కార్యదర్శులు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశమైన కార్యదర్శులు ఎంపీడీఓ, ఎంపీఓలకు వినతిపత్రాలు అందజేసి నిరసన తెలిపారు. సోమవారం మండలంలోని రేచింతలలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి మణ్యంపై మాజీ వార్డు సభ్యుడు రాములు పరుష పదజాలంతో దూషిస్తూ, దాడికి పాల్పడ్డాడని ఆరోపించారు. గ్రామస్తులు నిలువరించిన కార్యదర్శిపై నిర్లక్ష్యంగా ప్రవర్తించాడని మండిపడ్డారు. విధుల్లో ఉన్న కార్యదర్శిపై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వనపర్తికి చేరుకుని ఉన్నతాధికారుల వద్ద తమకు న్యాయం చేలని కోరారు.

'ఆరోపణల్లో నిజం లేదు'

మరికల్: తీలేర్ ప్రాథమికొన్నత పాఠశాల ఉపాధ్యాయులు సక్రమంగానే తమ విధులకు హాజరవుతున్నారని హెచ్‌ఎం అనూరాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నలుగురు మెడికల్ సెలవుపై వెళ్లిన రోజున రాజకీయ నాయకులు తనిఖీ చేశారని, వారు మెడికల్ సెలవుపై వెళ్లారని వారికి సూచించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలకు ఇష్టానుసారంగా వస్తున్నారని చేసిన ఆరోపణలో నిజం లేదన్నారు. ఎవరైనా ఉపాధ్యాయులు విధులకు ఇష్టారీత్య వ్యవహరిస్తే ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

వైభవంగా బాగ్మార్‌సాబ్ ఉర్సు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని బాగ్మార్‌సాబ్ దర్గా ఉర్సు మంగళవారం వైభవంగా నిర్వహించారు. గంధోత్సవాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గాలో చాదర్లు, పూలు సమర్పించి ప్రత్యేక పాతేహాలు ఇచ్చారు. ఉర్సు వేడుకల్లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా దర్గా నిలుస్తుందన్నారు. తన హయాంలో దర్గా అభివృద్ధికి రూ.25లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రహెమాన్, నాయకులు మహమూద్‌అలీ సనా, మోసీన్, సుల్తాన్, ఇబ్రాహీం, వాజిద్, శ్రీనివాసులు, నవకాంత్, భాస్కర్, హారూన్, పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



నారాయణపేటలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



ఊట్కూర్‌లో..

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎంగా భవిత, డీఈఓగా భవాని, ఎంఈఓగా జయశంకర్ వ్యవహరించగా పలువురు టీచర్లుగా విధులు నిర్వహించారు. చక్కటి విద్యాబోధన చేసిన వారికి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం జయప్రకాష్, శ్రీనాథ్, నర్సింహులు, వెంకటయ్య, జహంగీర్ పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల్లలకు చెందిన విద్యార్థులు మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. డీఈఓగా మల్లీశ్వరీ, ఎంఈఓగా సంధ్య, ప్రిన్సిపాల్‌గా కావేరిలతోపాటు 30మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయ వృతిలో చక్కగా అభినయం చేసిన విద్యార్థులను శ్రీవాణి పాఠశాల కరస్పాడెంట్ వేంకటేశ్వర్లశర్మ, ప్రిన్సిపాల్ వినితమ్మలతో ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మార్సీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని అనుగొండలో పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా చంద్రకళ, డీఈఓగా మౌనిక ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటస్వామి, రాజు, కుర్మయ్య, మహేందర్‌గౌడ్, రమేష్ కుమార్, వరలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని నందిపాడ్ ఉన్నత పాఠశాలలో, జాధరామ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అలాగే జాధరామ్‌పల్లి పాఠశాలలో డీఈఓగా శివకేశవులు, ఎంఈఓగా అనుసూయ, హెచ్‌ఎంగా నవీన్ ఉపాధ్యాయులు మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులుకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వంశీవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఆనంద్‌కుమార్, వెంకట్‌రాములు, ప్రభాకర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని ఉజ్జెల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, కృష్ణవేణి, మహేష్, భవ్యశ్రీ, శ్రీరామకృష్ణ, సంధ్య, మంజుల పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని అవుసలోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కలెక్టర్‌గా వైశాలీ, హెచ్‌ఎంగా రాధిక, డీఈఓగా కస్తూరి, ఎంఈఓగా నవ్యశ్రీ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కాశీం, భాస్కర్, అరుణ, స్వరూప, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో..



మరికల్‌లో ..



నందిపాడ్‌లో..

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



మద్దూర్‌లో సమీక్ష నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్, పరీక్షల అధికారి రాంరెడ్డి

మద్దూరు: ఇంటర్ పరీక్షల కోసం అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 237మంది, ద్వితీయ సంవత్సరంలో 190మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ప్రిన్సిపాల్ మద్దిలేటి తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్షకేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షల అధికారిగా రాంరెడ్డి వ్యవహరిస్తున్నారు. మంగళవారం పరీక్ష సిబ్బందితో సమావేశం నిర్వహించి పరీక్ష ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు.

మక్తల్: ఇంటర్‌మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్నీ ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కస్టోడియల్ అధికారి బి.ఉషారాణి తెలిపారు. బుధవారం నుంచి ఇంటర్‌మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నారు. పట్టణంలోని మూడు కేంద్రాల్లో 997మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి, గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు.

వైభవంగా మహాపడిపూజ



మరికల్‌లో పూజలు చేస్తున్న శివస్వాములు



మక్తల్‌లో పూజలు చేస్తున్న శివభక్తులు

మక్తల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ఉన్నప్పుడే జన్మసార్థకమవుతుందని ధర్మ ప్రచారక్ విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య అన్నారు. పట్టణంలోని మంగళవారం శ్రీ మల్లికార్జున ఆలయం వద్ద శివస్వాముల మహాపడిపూజను వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు.. పట్టణంలో పురవీధుల గుండా కలశ ఊరేగింపుతో పడమటి ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు..

పట్టణంలోని శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీవారి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శివభక్తులు ప్రత్యేకంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానం చేశారు.

మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో గ్రామ పూజ మహోత్సవంలో భాగంగా మంగళవారం శివస్వాముల ఆధ్వర్యంలో స్వాములు భజన గీతాలను అలపించగా, గురుస్వాములు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం, కల్యాణమహోత్సవం కార్యక్రమం ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో శివస్వాములు, గ్రామస్తులు రాగా వారికి తీర్థప్రసాదలతోపాటు అన్నదానం నిర్వహించారు.

ప్రారంభమైన ప్రతిష్ఠాపన మహోత్సవాలు



పట్టువస్త్రాలతో భక్తులు



పత్ర్యేక అలంకరణలో అమ్మవారు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం రవీంద్రనగర్‌లోని పోచమ్మదేవి (శీతలాదేవి) ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో శిఖర కలశ, నాగదేవత ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం సవత్స గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, పంచగవ్యప్రాశన, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, ప్రధాన కలశస్థాపన, సాయంత్రం మంగళహారతి పూజలు నిర్వహించారు. అదే విధంగా పోచమ్మ దేవాలయం నుంచి కమిటీ తరపున శ్రీఎల్లమ్మ దేవాలయం, శ్రీవాసవీ ఆలయం, తోట మైసమ్మ ఆలయం, చౌడేశ్వరి దేవాలయం, మల్లమ్మ దేవాలయం, అంబాభవానీ ఆలయాలకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం వేదపారాయణం, జలాధివాస ఉత్థాపన, పోచమ్మదేవికి చండీహోమం, శిఖర కలశాలు, నాగుల ఊరేగింపు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు కనికె శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులు వేదవ్రత్, కోశాధికారి బుట్ట ఆనంద్‌కుమార్, అర్చకులు గంగాపురం రామకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు భవిష్యనిధిని వినియోగించుకొండి



కార్మికులకు గుర్తింపు కార్డులిస్తున్న అధికారుల

ఆత్మకూర్: బీడీ కార్మికులు, మున్సిపల్ కార్మికుల నిధి ఆప్కేనిఖత్ 2.0 (భవిష్యనిధి)ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నోడల్ అధికారి ఓబుల్‌నాథ్ నాయక్ అన్నారు. మంగళవారం ఆత్మకూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈపీఎఫ్ సభ్యులకు, కార్మికులకు అవగాహన కల్పించారు. భవిష్యనిధి సంస్థ మాదాపూర్, హైదారాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో కార్మికులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. కేవైసీ ఆన్‌లైన్‌లో పొందుపర్చుకోవాలని, కార్మికుల పేర్లు, తండ్రి పేరు, ఇతర వివరాలను నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీడీ కార్మికుల సంఘం నాయకులు రాజు, ప్రసాద్, హన్మంతు, పీఎస్ సిబ్బంది మారుతి, రాకేష్, అభిలాష్‌జైన్, కార్మికులు ఉన్నారు.

అఖండ భజనలకు ఏర్పాట్లు

స్టేషన్ మహబూబ్‌నగర్: అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం కొత్తగంజ్ బ్రిడ్జి పక్కన నీలకంఠస్వామి ఆలయంలో 50వ ఇంటింటా భజన–మన ఇంట్లో భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు దేవాలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 5 గంటలకు కాషాయ ధ్వజారోహణ, గోపూజ, అఖండ జ్యోతి ప్రజ్వలన, 6 గంటలకు నీగానమే నా ప్రాణం అఖండ భజన ప్రారంభం, సాయంత్రం 6 గంటలకు భజన ముగింపు, 6.30 గంటలకు పడిపూజ నిర్వహించనున్నారు. సమితి జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్ మాట్లాడుతూ ఇప్పటికీ 49 బుధవారాలు కార్యక్రమాన్ని నిర్వహించామని వివరించారు.

సమస్యలు పరిష్కరించండి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వ గ్రీవెన్స్‌లో దేశ ప్రధానికి విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.